
# ప్రశ్న

**భానుమూర్తి** కాలేజీ మానేశాడు.

భానుమూర్తి సహచరుల కెవరికీ అది అర్థం కాలేదు. అతడు అందరికీ చిక్కు ప్రశ్నే అయి కూర్చున్నాడు, ఇంటా బయటా కూడా. అతను మేరీని తప్పకుండా చేసుకుంటాడని ఘంటాపథంగా తాను చెప్పగలనని శర్మ అంటే, అలా ఎన్నటికీ జరగదనీ, వాడు ఎప్పటికయినా భానుమతినే వివాహమాడతాడనీ, అందులో ఎన్నో సమస్యలు ఇమిడి ఉన్నాయనీ, భానుమతి బాలవితంతువే కాకుండా భామమూర్తి, పేరుకు కూడా ఎంచక్కా కలిసిందనీ మూర్తి శర్మను ఖండించాడు. ఈ రెండూ జరగనివని, సి సెక్షన్‌లోని రమాదేవితో భానుమూర్తి నాటకంలో వేషం వేస్తూ తన్మయత్వంతో చెప్పిన



ప్రేమించ గల శక్తి కలవారు కేవలం ఒక్కరిని మాత్రమే ప్రేమించి, తమ జీవితాలకు సాఫల్యం చేకూరినదని సంతృప్తి చెందరు. ఇది స్త్రీ పురుషుల మధ్య పెక్కు సమస్యలు ఉత్పన్నం కానడానికి కారణం అవుతుంది. ఏది నిజమైన ప్రేమో తెలియదు.

---

సంభాషణలు తిరిగి చెప్పాడు రాఘవరావు.

అయితే, వాళ్లంతా ఇలా అనుకోవటానికి కారణాలు కావలిసినన్ని ఇచ్చినవాడు భానుమూర్తి. అతను ఎవరికి విరోధి కాడు. అతనంటే అంతా పడి చస్తారు. పొరపాటున భానుమూర్తి కనిపించని రోజు నైరాశ్యంగానే ఉంటుంది అందరికీనూ. అతను అన్నిటిలోనూ ఉంటాడు. పాటల్లోనూ, ఆటల్లోనూ, నాటకాల్లోనూ, చర్చల్లోనూ అన్నింటిలోనూ ముందే ఉంటాడు. ముందుగానే వస్తాడు. ఎంత దూరాన్నుండి అయినా ఎటువంటి వ్యక్తినయినా ఇట్టే ఆకర్షించే శక్తి భానుమూర్తిలో ఉంది. విద్యార్థినులు అతగాడంటే ఎంతో గౌరవంగా చూస్తారు; భక్తిభావమూ ప్రదర్శిస్తారు. ఎంతోమంది తమకు తెలీకుండానే అతణ్ణి గాఢంగా ప్రేమిస్తారు. అయితే, భానుమూర్తి మేరీతో సన్నిహితంగా ఉన్నట్లు అంతా గ్రహించారు. అంతే కాదు; అతను ఎన్నోసార్లు భానుమతితో ఒంటరిగా మాట్లాడుతూ ఉండటం చూసినవాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలేజీలో నాటకం వేశాక రమాదేవితో పరిచయం వృద్ధి అయింది. అయితే, ఇవేవీ అంత పట్టించుకోవలిసిన విషయాలు కావు. కానీ,భానుమూర్తి హఠాత్తుగా చాలామంది ముందు స్వయంగా అనేశాడు, త్వరలోనే తాను ఓ ఇంటివాణ్ణి అవబోతున్నానని "ఏమిటి?" అంతా గతుక్కుమన్నారు. ఎవరు? ఏమిటి? ఇత్యాది ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టుకోలేక పోయారు. అక్కడినుండి మొదలయింది. భానుమూర్తి ఎన్నిసార్లు వేదిక మీద నిలబడి విధవా వివాహాలను గురించి మాట్లాడాడు? కులాంతర, మతాంతర వివాహాలను గురించీ, తక్కువ కులస్థులనబడేవాళ్ల గురించీ ఎన్నిసార్లు ప్రసంగించాడు? అంతేనా? కాశేశ్వరరావుగారి వరకట్న నిషేధం అచ్చుకాగితాలు కాలేజీకివస్తే మొట్ట మొదట సంతకం పెట్టి అందరికీ మార్గదర్శకుడు అయ్యాడు. కట్నానికి అమ్ముడుపోయేటంత నైచ్యం పురుషుడికి ఇంకోటి లేదని సహాధ్యాయులందరికీ ఉద్రేకం పుట్టించాడు. అతని గొంతులో మంత్రశక్తి ఉంది; గంభీరత ఉంది; ఉద్రేకం ఉంది; మార్దవం ఉంది. కరుణ, ప్రేమ, ఆవేశం ఉన్నాయి. అతను నాటకాలు ఎన్నో వేశాడు. అలానే రమాదేవితోనూ వేశాడు. ఎంతోమంది విద్యార్థినులతో ఒంటరిగా మాట్లాడాడు. భానుమతితోనూ అలానే మాట్లాడాడు. మేరీతో చాలాసార్లు సినీమాలకు వెళ్ళాడు. చర్చికి కూడా వెళ్లాడు. మేరీ బహూకరించిన చిన్న బైబిల్ అతని పాంటుజేబులో ఎప్పుడూ ఉండటంచాలామందికి తెలుసు.

హఠాత్తుగా భానుమూర్తి కాలేజీ మానేసేయటం సహాధ్యాయులందరికీ పెద్ద ఆఘాతం కలిగించింది. అయినా, ఏమీ పట్టించుకోనట్టూ, బాధపడనట్టూ కనిపించినవాళ్ళు మాత్రం మేరీ, భానుమతీ, రమాదేవీనూ.

"ఇంత మోసం చేస్తావనుకోలేదు. ఆ బైబిల్‌లో నా హృదయం ఉంచానని నీకు చెప్పినప్పుడు అది నా అదృష్టం అన్నావు. మరి ఇప్పుడు భానుమతిని చేసుకొంటానని మాట ఇచ్చావు. స్త్రీ హృదయంతో ఆడుకోవటం నీకు సరదా?" మేరీ ఉద్రేకంగా వేసిన ప్రశ్న.

"ఆ రోజు వేదిక మీద నీవు అలా ఉద్రేకంగా మాట్లాడుతూ మధ్య మధ్య నా ముఖంలోకి చూసినప్పుడు నేను ... నేను స్వర్గాన్నే నిర్మించుకొన్నాను. నాతో స్వయంగా పునర్వివాహం ఉత్తమమనీ, అందులో ఏమీ దోషం లేదనీ, జీవితం నరకం చేసుకోవద్దనీ, బతుకుకు అర్థం ఉందనీ ప్రేమించటం నేర్పావు. ప్రేమించావే అనుకున్నాను. కానీ...కానీ, కులాంతర, మతాంతర వివాహమేనా నువ్వు నిర్ణయించుకొన్నది? వితంతు వివాహం కాదా? నా మనస్సును ఎందుకు మభ్యపెట్టావు? నాలో ఎందుకు ఆశలు రేకెత్తించావు?" దుఃఖంతో నిండిన భానుమతి అడిగిం దీ ప్రశ్న.

"దేవీ, ఇది ఈనాటి బంధం కాదు. ఇది యుగాల బంధం. నీవూ నేనూ ఇలాగే, ఒకరిలో ఇంకొకరం కలిసిపోయి ఇమిడిపోదాం అంటూ అలా నన్ను దగ్గిరికి తీసుకొంటూ ఉంటే నేను ఇంకో జన్మ చూశాను. నిజమే, మనది జన్మాంతర బంధం. అందుకే ఆక్షణాన ఇద్దరం అలా అయిపోయాం. కాని, ఆ మాటలు నమ్మిచేసి ఆ భానుమతినే చేసుకొంటావా? ఆ వితంతు వివాహమేనా నువ్వు కోరేది? వేదిక మీద మాట్లాడినమాటలు, ఆదర్శాలు అంటూ ఆపేద వితంతువును, రూపహీనను, ధనహీనను ఏమి చూసి చేసుకొంటున్నావు? నన్ను కాదని మాట ఇచ్చావన్నమాట." రమాదేవి కంఠంలో అందె వేసిన వాచకాభినయం, జాలి, మ్లానత, ప్రేమ, బాధ, తీవి, గర్వం, పరిహాసం, ఎత్తిపొడుపు.

భానుమూర్తి, నిరుత్తరుడూ, నిశ్చలుడూ అయిపోయాడు. ఎవరు చెప్పారూ? అని ఎవరినీ అడగలేదు. భానుమూర్తి కాలేజీ మానేశాడు. ఇది అందరికీ తెగని ప్రశ్నే అయింది. భానుమూర్తి ఇంటా బయటా చిక్కు ప్రశ్న అయి కూర్చున్నాడు.

● ● ●

ఉద్యోగంలో ప్రవేశించి అయిదేళ్లయినా భానుమూర్తి ఓ ఇంటివాడు కాలేదు. రెండేళ్ల బిడ్డను చంకనెత్తుకొని హఠాత్తుగా ఓ రోజు చర్చిలో మేరీ కనిపించింది. ఒక్క మాటా మాట్లాడుకోలేదు. అయినా, ఆమె కళ్లలో ఏదో చదివాడు భానుమూర్తి. అతడి జేబులో బైబిల్ ఆమెకు కనిపించింది. తల వంచుకొని మౌనంగా ప్రార్థించింది: "ప్రభూ, నన్ను క్షమించు. ఆ ప్రేమమూర్తిని నేను ఇంకా ప్రేమిస్తున్నాను. ఓ కరుణామూర్తీ, అతణ్ణి కరుణించు. అతణ్ణి కరుణించు."

భానుమూర్తికి బదిలీ అయింది. పెద్ద ఉద్యోగమూ అయింది. అయినా,అతను ఒంటరిగానే ఉండిపోయాడు. ఆనాటి భానుమూర్తి ఉద్రేకపూరితమైన మాటలు మళ్లీ ఈనాడు వయస్సు పెరిగిన సహాధ్యాయులు ప్రతి

---

**పెక్కెం నరసింహారావు**

---





శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును.

మధుమేహము, రక్తపు పోటు, కుష్ఠు, బొల్లి, కేన్సర్, క్షయ, సంతానము లేనివారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావల వారికి కాయకల్ప చికిత్స చేయబడును ఈ చికిత్సవల దేహములో న్న వ్యాధులు తొలగి పోవుట .గాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు ఒక రూపాయి పంపవలయును.

శ్రీ యోగాశ్రమము,
పి. ఓ. పెదవాల్తేరు, విశాఖపట్టణము


కల్లో చదవగలిగారు. విధవా వివాహాలు, వరకట్న నిషేధాలు కేవలం సభల్లో ఉపన్యాస వస్తువులేనా అనీ, వేదికల మీద గొప్పగా ఉపన్యాసాలు చెప్పేవాళ్ళు ముందు తాము ఏమి చేసి చూపిస్తారనీ సూటిగా ప్రశ్నించాడు. అతని వ్యాసాలతోబాటు అతని ధోరణి విజృంభించి కొందరిని తికమక పెట్టింది. ఎందరినో ఊపిరి భారంగా పీల్చుకోనిచ్చింది. అయినా, అతడు ఒంటరిగానే ఉండిపోయాడు. అతను చెప్పిన, చెబుతున్న ఆదర్శాలూ, ఆశయాలూ అతడిలో భద్రంగా ఉండి అందరిలోనూ ప్రభావాన్ని కలుగచెయ్యడం మొదలు పెట్టాయి. అయినా, అతను ఒంటరిగానే ఉండిపోయాడు. ఇంటా బయటా చిక్కు ప్రశ్నే అయిపోయాడు.

శుభలేఖ అందితే భానుమతి పెళ్ళికి వెళ్ళాడు. ఉద్రేకపూరితంగా అతను ఇచ్చిన ఉపన్యాసం మధ్యలో భానుమతి ముఖంలో గతం జ్ఞప్తికి వచ్చి, కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అతను వీడ్కోలు తీసుకొంటున్నప్పుడు ఆమె ఏదో మాట్లాడాలని శతవిధాల ప్రయత్నించింది. ఒక్క ముక్కా పెదవి దాటి బయటికి రాలేదు. కాని, ఆమె కళ్ళలో ఏదో చదివాడు భానుమూర్తి. ఎన్నో ఉపన్యాసాలు భానుమూర్తి ఇచ్చాడు. మరెన్నింటికో హాజరయ్యాడు.

భానుమూర్తి దూరంగా ఆకాశంలోకి చూస్తూ ఉండిపోయాడు. పరిగెడుతున్న చేలూ గుండ్రంగా ఊగుతున్న వృక్షాలూ ఎక్కడివక్కడే ఉన్నాయి. అంతా భ్రమ. నవ్వుకున్నాడు భానుమూర్తి. రైలు వేగం అందుకొంటూంది. పెట్టె అంతా కలియచూశాడు. అతనికి సందేహం లేదు. అది ఆమె గొంతే. పిల్లను కోప్పడుతూంది. "అయ్యయ్యో! ఆ పుస్తకం అలా చించేస్తావేమే, పిచ్చిదానా?" "ఏమేమిటో అంటూంది. గారాం చేస్తూంది. అంతలోనే భయపెడుతూంది. ఆ గొంతు, ఆ వాచకం ఇప్పుడు కాదు— యుగాల అనంతరమయినా, నిద్రలోనైనా అతను గుర్తుపట్టగలడు. అయినా, భానుమూర్తికి కుతూహలం ఏమీ కలగలేదు. గతం మరోసారి ముందు నిలబడింది. దూరం నుండి ఏదో ప్రశ్న సూటిగా వేస్తూంది. అతను ఉక్కిరి బిక్కిరే అయిపోతున్నాడు. తాను ఓడిపోయాడా? అనుబంధం తెంచుకోవటం స్త్రీకేనా చేతనయింది? ఏదో స్టేషన్ వచ్చింది. పెట్టె అంతా ఖాళీ అయింది. ఆమె ఇవతలికి వచ్చింది. భర్త కాబోలు ఎదురు వచ్చాడు. కారు డ్రైవర్ పిల్ల నెత్తుకున్నాడు. భర్త ప్రశ్నకు ఏదో చెబుతూంది పరాకుగా. అదే గొంతు. అవే కళ్ళు. అదే ఠీవి. ఇదే చూపు. ముఖంలో ఎన్నో మార్పులు. కళ్ళతోనే...ఒక్క మాటా మాట్లాడలేదు. నాలుగడుగులు వేస్తూ వెనక్కు తిరిగి మళ్ళీ మళ్ళీ చూస్తూనే ఉంది. అవే కళ్ళు. అవే పెదవులు. రైలు కూసింది. కదిలింది. వేగం అందుకొంటూంది. భానుమూర్తి ఒంటరిగా ఆ పెట్టెలో ఉండిపోయాడు. దూరం నుండి ఎవరో అతణ్ణి దీనంగా ప్రశ్నిస్తున్నారు. పొరపాటు ఎవరు చేశారు? శిక్ష ఎవరికి? అదీ భానుమూర్తి ఆవేదన. ఇంటా బయటా చిక్కు ప్రశ్న. అయినా, భానుమూర్తి చలించలేదు. ఒంటరిగానే ఉండిపోయాడు. కాని, ఎవరూ ఎరగని ఓ మూర్తి దూరంగా ఉండి భానుమూర్తిని మాత్రమే శాశ్వతంగా ప్రశ్నిస్తూనే ఉంటుంది. ★

వుడ్‌వార్డ్స్‌తో
మీ శిశువును ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

వుడ్‌వార్డ్స్, కడుపునొప్పి, పుల్లదనం, కడుపు ఉబ్బరం, పళ్ళు చేయునపుడు కలిగే జబ్బులకు తక్షణ నివారణ కలిగించును. వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్‌ను సర్వదా సిద్ధంగా వుంచుకోండి!




తెలివైన తల్లులు 100 ఏళ్లకు పైగా వాడుచున్నారు.

LPE Aiyars. F. 10 TL